# మన
# తండ్రియైన దేవుడు

మార్క్ డ్రాబెన్ స్టాట్

ముద్రణ మరియు ప్రచురణ:
ప్రింట్‌ల్యాండ్ పబ్లిషర్స్
జి. పి. ఒ. బాక్స్ - 159,
హైదరాబాదు ( ఆం. ప్ర.) 500 001
ఇండియా.

పరిచయము ..... i
Introduction

బైబిలు నందున్న దేవుని యొక్క
ప్రకటనలు (జ్ఞానోదయాలు) ..... 1
Revelations of God in the Bible

మన పరలోకపు తండ్రి ఎవరు? ..... 5
Who is our heavenly Father?

మనము ఏరీతిగా దేవుని యొక్క
పిల్లలము కాగలము? ..... 11
How do we become children of the Father?

యోహాను సువార్త 3వ అధ్యాయము
నుండి కొన్ని పాఠములు ..... 12
Lessons from John 3

అపోస్తలుడైన పౌలు యొక్క పత్రికల
నుండి కొన్ని పాఠములు ..... 16
Lessons from the writings of the Apostle Paul

ముగింపు ..... 18
Conclusion

ప్రశ్నలు ..... 20
Questions

# మన తండ్రియైన దేవుడు

## God our Father

"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" ( ఆది 1:1)
పై తెలిపిన కొన్ని పదాలు గల వాక్యంతో బైబిలు మనల్ని దేవునికి పరిచయం చేస్తూంన్నది. బైబిలు యొక్క దేవుడే, ఆకాశమును మరియు భూమిని సృజించిన సృష్టికర్తయని, జీవమును, ఆహారమును దయచేసినవాడు ఆయనే అని మనము నేర్చుకొనియున్నాము. అయితే భూమ్యాకాశములను సృజించినదానికంటే దేవుడు ఎంతో గొప్పవాడని, ఆయన మన పరలోకపు తండ్రి అని బైబిలు బోధిస్తూవున్నది.

దేవుడు మనకు పరలోకపు తండ్రిగా వుండి, మనము ఆయనకు సొంత పిల్లలుగా వుండవలెనని, కోరుచున్నాడు. బైబిలు నందున్న బలమైన వర్తమానములలో ఈ అంశము ప్రధానమైనది. దేవుడు మనల్ని ఆయనకు ఒక ప్రత్యేకమైన కుటుంబముగా ఉండులాగున చేయవలెనని సంకల్పము కలిగియున్నాడు. అయితే ఇది అసంకల్పితంగా జరిగే క్రియ కాదు కానీ, తప్పక ఆయన నిర్దేశించిన ఒక ప్రత్యేకమైన మార్గములో మాత్రమే మనము ఆ కుటుంబములోనికి ప్రవేశించవలసిఉంది. ఆ యొక్క ఏకైక మార్గము ఈ క్రింది వచనంలో తెలుపబడివుంది:

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టిన వారేగాని, రక్తము వలనైనను శరీరేచ్ఛలవలనైనను మనుషేచ్ఛల వలనైనను పుట్టినవారు కారు." (యోహాను 1:13)

ఈ కరపత్రము ద్వారా మన తండ్రియైన దేవుని గురించి మరియు మనము ఆయనకు ఏరీతిగా పిల్లలము కాగలమో దానిగురించి నేర్చుకుంటాము.

## బైబిలునందున్న దేవుని యొక్క ప్రకటనలు

**Revelations of God in the Bible**

దేవుడు తనకు తానుగా ఏరీతిగా మనకు బయలు పరచుకున్నాడో దానికి సంబంధించిన సమగ్ర సమాచారమంతయు బైబిలునందు పొందుపరచబడిఉంది.

ఎన్నో సమయాలలో, ఎన్నో మార్గాలలో దేవుడు తనను తాను బయలుపరచుకొని యున్నాడు. ఎన్నోసార్లు ఎన్నో విధాలుగా తన్ను గురించి తెలియజేసుకొన్నను, ఆయన ఒకే దేవుడైయున్నాడు. విస్తారమైన ఆయన యొక్క ప్రకటనలు అన్నియు కూడా బైబిలునందు నమోదు చేయబడియున్న వి.

భూమిని అందులోని సమస్తాన్ని సృష్టించిన ఎంతో కాలము తరువాత దేవుడు తనకు తానుగా ఒక ప్రత్యేకమైన వ్యక్తికి, దేవుని చేత అబ్రాహాము అను పేరు పెట్టబడిన వ్యక్తికి ప్రత్యక్షపరచుకొన్నాడు. అంతే కాకుండా ఎంతమాత్రము నమ్మశక్యము కానటువంటి, మరియు ఆశ్చర్యకరమైనటువంటి వాగ్దానాలుచేశాడు. ( ఈ మొట్ట మొదటి వాగ్దానాలు, ఆదికాండము 12వ అధ్యాయంలో వ్రాయబడియున్నవి) అయితే అబ్రాహాము దేవుని నమ్మాడు, అంతే కాకుండా తాను ఎంతమాత్రము ఎరుగని సుదూర ప్రాంతానికి ప్రయాణంచేశాడు. అబ్రాహాము ఒకపెద్ద జాతిగా రూపుదిద్దుకుంటాడని, నిత్యజీవముతో ఒక దివ్యమైన స్వాస్థ్యమును పొందగలుగుతాడని దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేసియున్నాడు. వీటి తరువాత నేను నీ దేవుడనైయుందును ఆది 17:7) అను గొప్ప వాగ్దానంచేశాడు.

ఈ వాగ్దానం ద్వారా సమస్త భూమ్యాకాశములకు సృష్టికర్తయైనవాడు, అబ్రాహాము దేవుడు, ఇస్సాకు దేవుడు, యాకోబు దేవుడు, యాకోబు వారసుల దేవుడు, మరియు ఇశ్రాయేలీయుల దేవుడు అయ్యాడు.

నాలుగు వందల సంవత్సరాల తరువాత, అబ్రాహాము యొక్క వారసులు, ఎంత మాత్రము దేవుడు లేనటువంటివారిగా ఎంచబడి ఐగుప్తీయులకు బానిసలయ్యారు. అయితే దేవుడు ఆయన ప్రజలను మరచిపోలేదు కానీ, ఇంకొక ప్రత్యేకమైన రీతిలో మోషే ద్వారా తనను తాను బయలు పరచుకొనియున్నాడు. దేవుడు తాను నిర్దేషించిన ఒక కార్యమును సంపూర్తి చేయవలసివున్నదని మోషేతో చెప్పియున్నాడు. మోషే దేవుని ప్రజలను వారి బానిసత్వమునుండి విమోచించవలసియున్నది. అందువలన దేవుడు తనను తాను మోషేకు బయలు పరచుకొనవలసి వచ్చెను, గనుక - నీవు ఎవరు? నాతో చెప్పుమని మోషే ప్రశ్నించాడు. అందుకు జవాబుగా ఒక గొప్ప శబ్దము

" నేను ఉన్నవాడను అనువాడనై యున్నానని నీవు ఇశ్రాయేలీయులతో

చెప్పవలెననెను." (నిర్గమ 3:14)

అంతేకాకుండా దేవుడు, "యెహోవా" అను నామముతో కూడా బయలుపరచుకొని యున్నాడు. యెహోవా - అను హెబ్రీ నామమునకు అర్థము. "ఉండినవాడు", "ఉన్నవాడు", "ఉండబోవువాడు". (ప్రకటన 1:8, చూడుము)

మోషేకును, ఇశ్రాయేలీయుల ప్రజలకును, వారినందరిని ఐగుప్తుబానిస జీవితం నుంచి ఎన్నో అద్భుతమైన క్రియలద్వారా విడుదల కలిగించి, తాను శక్తిగల విమోచకుడైన దేవుడై ఉన్నట్లుగా తనను తాను వారికి బయలుపరచుకున్నాడు. ఆ తరువాత సుమారు 500 సంవత్సరాల అనంతరం, రాబోవు శతాబ్దాలలో ఎవ్వరు కూడా తనతో సరికానటువంటి వ్యక్తిగా రూపుదిద్దుకున్న ఏలియాకు, దేవుడు బయలుపరచుకున్నాడు. ఒకప్పుడు ఏలియా భయము చేత దేవుని పర్వతమైన హోరేబునకు పారిపోయి యుండెను. (1రాజులు 19వ అధ్యాయం) ఆ సమయమున దేవుడు ఏలియాను గుహలో నుండి పిలిచి, పర్వతము యొక్క శిలలు బ్రద్దలైన, పెనుగాలి ద్వారా అతనికి బయలు పరచుకొన్నాడు. కానీ దేవుడు ఆ గాలియందు ప్రత్యక్షము కాలేదు. ఆ తరువాత భయంకరమైన భూకంపము ద్వారా బయలుపరచుకొన్నాడు. కానీ ఆ భూకంపమునందు ప్రత్యక్షము కాలేదు. అప్పుడు ఒక మెరుపు ద్వారా బయలుపరచుకొన్నాడు, కానీ, ఆ మెరుపునందు కూడా ప్రత్యక్షము కాలేదు. అయితే వీటన్నిటి తరువాత మిక్కిలి నిమ్మళమైన స్వరముతో దేవుడు మాట్లాడినాడు.

పాతనిబంధన గ్రంథమందు దేవుడు, అబ్రాహామునకు, మోషేకు మరియు ఏలియాకు ఏ విధంగా బయలుపరచుకొన్నాడో చదవగలం. బైబిలు నందు నమోదుచేయబడిన వన్నియు కూడా కొంత భయముగొలిపేవిగాను, ఎంతో చక్కని దృష్యాలుగాను ఉన్నవి. అంతే కాకుండా ఆ దృశ్యాలన్నియు కూడా, పాపులైనను మనుష్యుల దేవుడు ఎంతో దూరంలో ఉంచినట్లుగా కూడా గమనించగలం. అందుకనే దేవుడు ఎంతో అత్యున్నతమైన బహుదూరముగానుండి సమీపింపరాని తేజస్సులో ఉన్నాడు. ఎప్పుడైతే వారు దేవుడు తనను తాను బయలుపరచుకొన్న దృష్యాలను చూశారో, అది ఎంతో భయముగొలిపేదిగా ఉండెను. అబ్రాహామైతే నేలమీద పడి, గాఢనిద్రలోకి వెళ్ళాడు, మోషే తన ముఖాన్ని దాచుకున్నాడు. మరియు,

ఏలియా అయితే తన దుప్పటితో ముఖమును కప్పుకొన్నాడు. అదేవిధంగా దేవుడు తన ప్రజల పాపములను పరిహరించే విధానం కూడా చూసినట్లైతే, ఒక్క మనుష్యుడు మాత్రమే, అనగా ప్రధాన యాజకుడు మాత్రమే దేవుని అతిపరిశుద్ధ స్థలములోనికి వెళ్ళవలసివుండేది. అదీ కూడా సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే.

అయితే ఏలియాకు ప్రకటించిన వాటిలో కొన్ని ప్రత్యేకమైన విషయాలున్నవి, అవి మరుగుచేయబడివున్నవి. ఎప్పుడైతే ప్రభువైన యేసు సంపూర్ణంగా ప్రత్యక్షపరచబడతాడో, ఆ కాలములో ఆ విషయాలు బయలు పడతాయి.

ఆ తరువాత షుమారు 900 సంవత్సరాల అనంతరము అదే శబ్ద సందేశముతో దేవుని కుమారుడు యేసు అను పేరు గల మనుష్యుడు, బెత్లేహేము అను గ్రామమందు జన్మించాడు. ఈ యేసు ఎంతో ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో వచ్చాడు. ఇంతకువముందు ఎవ్వరూ ఎప్పుడూ చేయని విధంగా దేవుని మార్గం బయలుపరచడానికి, మన్నై మనకు ఆయనను గురించి తెలుసుకోవాలనే ఉద్దేశం బయలుపరచడం కోసం, దేవుడే తండ్రియైయున్నాడని బయలుపరచడం కోసం, తండ్రికి ఒక కుమారుడు అవసరమైయున్నాడు.

దేవుడే మనయొక్క పరలోకపు తండ్రి అని బయలు పరచడం, యేసు జీవితంలో ఆయనకు నిర్దేషించిన కార్యాలలో ప్రధానమైనది. అపోస్తలుడైన యోహాను, ఆయన సువార్తలోని తొలి పలుకుల్లో ఈ విధంగా చెప్తూవున్నాడు.

"ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14)

ఆ తరువాత యేసు తనకు తానుగా, "నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు." (యోహాను 14:9) అని చెప్పియున్నాడు. ఎంతో ప్రభావాన్ని కలిగించే రీతిగా, "తండ్రి ఏలాగో, కుమారుడు ఆలాగే" అని చెప్పియున్నాడు. ప్రత్యక్షంగా ఎవ్వడు కూడా, ఎప్పుడూ దేవుని చూడలేదు. అయితే ఇప్పుడు వారు దేవుని కుమారుని చూశారు. యేసును చూడటం ద్వారా, సమస్త దివ్యమైన దేవుని గుణగణాలను కూడా చూడగలిగారు.

ఏ దేవుడైతే అబ్రాహాము, మోషే మరియు ఏలీయాలకు బయలుపరచుకున్నాడో, ఆ దేవుడు ఇప్పుడు ఎంతో స్పష్టంగా - ఒక తండ్రిగా తెలియబడెను. అయితే కేవలం యేసు యొక్క తండ్రిగా మాత్రమే కాదు. ఒకప్పుడు, తన శిష్యులకు ఇప్పుడు తనను స్వీకరించిన ప్రతి ఒక్కరికి, దేవుని సమీపించినప్పుడు ఏ రీతిగా ప్రార్థించాలో ప్రభువు తన ప్రార్థన ద్వారా నేర్పియున్నాడు.

"పరలోకమందున్న మా తండ్రి నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక" (మత్తయి 6:9)

దేవుడు కుమారుని యొక్క తండ్రి, అయితే ఆశ్చర్యంగాను, నిస్సందేహంగాను మనందరికి కూడా తండ్రి. యేసుకు అప్పగింపబడిన పని దేవుని తండ్రిగా బయలుపరచడమే కాదు. నీవు, నేను, మనందరము ఆయనకు ఏ రీతిగా పిల్లలమౌతామో అది కూడా బయలుపరచియున్నాడు. మన పరలోకపు తండ్రి ఎవరు? మనం తండ్రికి ఏ రీతిగా పిల్లలం కాగలము? మనము ఆయన పిల్లలమైతే, అప్పుడు మనము ఎలా జీవించాలి? ఈ క్రింది వివరింపబడి యున్నది.

## మన పరలోకపు తండ్రి ఎవరు?

**Who is our Heavenly Father?**

దేవుడు, మనకు తండ్రి అనే అంశము ప్రధానంగా క్రొత్త నిబంధన నుంచి వెలుగులోనికి వచ్చింది. దీనికి కారణము ఎంతో స్పష్టంగా వుంది - దీనికి దేవుని యొక్క కుమారుడైన యేసు, తండ్రిని బయలుపరచవలసిన అవసరం వుంది. అయినప్పటికీ దేవుడే తండ్రి అనే ఇతివృత్తాన్ని పాతనిబంధనలో కూడా చూడగలం. అక్కడ "తండ్రి" అనే ప్రతిధ్వని నిచ్చే ఇతివృత్తంఉన్నది. ఉదాహరణ కొరకు 2వ సమూయేలు 7వ అధ్యాయమందు, ఇశ్రాయేలీయుల గొప్ప రాజులలో ఒకడైన దావీదుకు ఇచ్చిన వాగ్దానం ఈ విధంగా ఉంది.

"అతడు నా నామ ఘనతకొరకు ఒక మందిరమును కట్టించును; అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను; నేనతనికి తండ్రినైయుందును. అతడు నాకు కుమారుడైయుండును" (వచనం 13-14)

షుమారు క్రీస్తుకు 1000 సంవత్సరముల క్రితం వ్రాయబడిన ఈ

ప్రవచనము, యేసు ఒక గొప్ప రాజుగాను, దేవుని కుమారుడుగాను, ఆయన జన్మించినప్పుడు సంపూర్ణమైంది.

అదే విధంగా పాత నిబంధనలో మరియొక సారి తండ్రిగా 103వ కీర్తనలో అగుపరచబడ్డాడు. ఇది దేవుడే తండ్రి అని స్పష్టంగా ఉన్న వాక్యము.

"తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు యెహోవా తన యందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది. మనము మంటి వారమని ఆయన జ్ఞాపకము చేసి కొనుచున్నాడు" (కీర్తన 103:13-14)

ఎప్పుడైతే లేఖనాల దృష్ట్యా దేవుడు తండ్రిగా పిలువబడినను, అక్కడ నిజానికి ఆయన ఒక తండ్రిగా ప్రత్యక్ష్యపరచబడలేదు. అబ్రాహాము, మోషే, ఏలియా, మరియు పాతనిబంధనలోని కొంత మందికి దేవుడు, తన మహిమతోను బయలుపరచుకున్నాడు. కాని తండ్రిగా మాత్రం కాదు. ఆ దృక్కోణమును బట్టి చూడగా దేవుడు క్రొత్త నిబంధన యందు సంపూర్ణముగా బయలుపరచుకున్నాడు. యేసు తండ్రిని బయలుపరిచాడు. ఎందుకనగా ఆయన ఖచ్చితంగా తన యొక్క తండ్రి యొక్క గుణలక్షణాలు గల్గి ఉన్నాడు. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక మొదటి అధ్యాయం ఈ విషయం స్పష్టపరుస్తూవుంది.

"పూర్వ కాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. ఆయన, దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయుండి...." (హెబ్రీ 1:1-3)

పై వాక్యము ఎంతో ప్రాముఖ్యమైనది. ఎందుకనగా, యేసును మరియు తండ్రిని ఏ రీతిగా అర్థంచేసుకోవలెనో చాలా స్పష్టంగా చెప్తూవుంది. ఆయన తత్వముయొక్క మూర్తిమంతము అను పదము గ్రీకు పదమైన "కారాక్టర్" (Kharakter) అను పదమునకు తర్జుమా చేయబడివుంది. గ్రీకు నిఘంటువు (Greek Dictionary) నందు పై పదము కఠినమైన లోహముల ఉపరితలం మీద,

అక్షరాలను ముద్రించే వారు ఉపయోగిస్తున్నట్లు వ్రాయబడివుంది. ఉదా: "ఒక బొమ్మ లేక ఒక అంకె, లోహము యొక్క ఉపరితలం మీద ముద్రించబడినట్లుగాను" ఇంకొక రకంగా చెప్పాలి అంటే యేసు తన తండ్రి యొక్క గుణగణముల రూపము గలవాడైయున్నాడు. అనగా యేసు తన తండ్రి యొక్క "గుణగణాలను" కలిగియున్నాడు. అయితే యేసు తండ్రియొక్క కుమారుడేగాని యేసు దేవుడు కాదు. ఆయన దేవుని యొక్క కుమారుడు. (యోహాను 14:28, 20:17 చూడుము)

ఎప్పుడైతే మనము యేసువైపు చూస్తామో, ప్రతి విషయంలోను యేసులో తండ్రి మహిమను చూచినను కుమారునిగానే గౌరవిస్తాము. తండ్రి యొక్క సంకల్పమునకు, ఏర్పాటుకు యేసు నిదర్శనము.

యోహాను తన సువార్తలోని తొలి పలుకుల్లో ఈ విధంగా వ్రాశాడు:

"ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను" (యోహాను 1:18)

మనము యేసును బాగా పరిశీలించి చూసినప్పుడు, దేవుని గురించి ఏమి నేర్చుకుంటాము? నాలుగు సువార్తలలో యేసు (మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలు) తన యొక్క తండ్రిని గురించి పలికిన మాటలు చదువగలం. ఆయన మాటలు పరలోకమందున్న తండ్రి యొక్క గుణగణములను, లక్షణములు తెలియజేస్తాయి.

యేసు తన తండ్రిని గురించి వివిధ స్థలములలో చెప్పిన పాఠములు ఎన్నో ఉన్నను వాటిలో మూడు మాత్రమే ప్రత్యేకముగా యున్నవి. మొదటిది కొండమీది ప్రసంగం (మత్తయి 5,7 అధ్యాయములు) రెండవది పిల్ల ల గురించి నాలుగు సువార్తల నుంచి తీసిన భాగముల క్రమను. మూడవది యోహాను సువార్త నుంచి తీసుకున్న వివిధ ప్రసంగాల యొక్క క్రమములు

## కొండమీది ప్రసంగము నుండి కొన్ని పాఠములు

**Lessons from the Sermon on the Mount**

1. దేవుని యొక్క మంచితనమును సూచించు ఆయన నామమునకు సంబంధించినది. మరియు ఆయన పిల్ల లు ఆయన నామము మీద ఏ రీతిగా

ప్రతిబింభిస్తారు.

"మనుష్యులు మీ సత్క్రియలు చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" (మత్తయి 5:16)

2. దేవుడు పక్షపాతి కాడు, మరియు మనము కూడా అందరిని సమానంగా చూడవలెనని ఆశిస్తున్నాడు.

"నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డ వారి మీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతుల మీదను, అనీతి మంతులమీదను వర్షము కురిపించుచున్నాడు" (మత్తయి 5:44-45)

3. దేవుడు సమస్తమును ఎరిగి యున్నాడు కనుక మన క్రియలు ఆయనను ఆరాధించుటకును సేవించుటకు ఉపయోగించాలి అంతే కాని మన వ్యక్తిగతము కొరకు కాదు.

"మనుష్యులకు కనబడవలెనని వారి యెదుట మీ నీతి కార్యము చేయకుండ జాగ్రత్త పడుడి; లేని యెడల పరలోకమందున్న మీ తండ్రి యొద్ద మీరు ఫలము పొందరు.... అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును" (మత్తయి 6:1,6)

4. దేవుడు మన ప్రతి అవసరతను తీర్చును - కనుక మన జీవితాలను ఆయన సేవకొరకై సమర్పించుకోవలెను.

"మీరు మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగా ఉన్నవేవో ఆయనకు తెలియును..... ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును" (మత్తయి 6:8, 32-33)

5. మన విజ్ఞాపనలు మంచివైతే, ఆయన తప్పక దయచేయును

"అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును, అడుగు ప్రతివాడును పొందును, ..... పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటే ఎంతో నిశ్చయముగా మంచి యీవులనిచ్చును"

(మత్తయి 7:7-11)

6. దేవుడు కనికరముగలవాడు కనుక మనము కూడా కనికరము గలవారిగా నుండవలెనని ఆశిస్తున్నాడు.

"కాబట్టి మీ తండ్రి కనికరముగలవాడై యున్నట్లు మీరును కనికరముగలవారై యుండుడి" (లూకా 6:36)

## ఆయన ఉపన్యాసవములలో నుండి "పిల్లలకు సంబంధించిన" భాగములు – (పాటములు)

**Lessons from the "Children" passages**

1. మనము తప్పకుండా ఆయన పిల్లలైయుండవలెను - మరియు చిన్నపిల్లలవలే ఆయనను నమ్మాలి - మనము ఆయన రాజ్యములో వుండవలెననిన.

"చిన్న బిడ్డవలే దేవుని రాజ్యము నంగీకరింపని వాడు అందులో ఎంత మాత్రము ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మార్కు 10:15)

2. మనము మనకుగా దేవుని యొక్క స్థలంలో ప్రవేశించలేము.

"ఆయన ఒక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను - మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 18:2-3)

## యోహాను సువార్త నుండి కొన్ని పాఠములు

**Lessons from the book of John**

1. కృప, సత్యము అనునవి దేవుని యొక్క ప్రత్యేక లక్షణములైయున్నవి.

"ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14)

2. దేవుడు ప్రేమా స్వరూపి- ఆయన యేసును ప్రేమించినట్లే పిల్లలందరిని ప్రేమిస్తున్నాడు.

"దేవుడు ప్రేమా స్వరూపి; ప్రేమలేని వాడు దేవుని ఎరుగడు" (1యోహాను 4:8)

"తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించి యున్నాడు." (యోహాను 3:35)

"మీరు నన్ను ప్రేమించి, నేను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక తండ్రి తానే మిమ్మును ప్రేమించుచున్నాడు." (యోహాను 16:27)

## తండ్రి ఒక బోధకుడైయున్నాడు

**The Father is a Teacher**

"కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను - తండ్రి యేమి చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయును" (యోహాను 5:19)

"కావున యేసు - మీరు మనుష్యకుమారుని పై కెత్తినప్పుడు నేనే ఆయననినియు, నా అంతట నేనే యేమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాట్లాడుచున్నాననియు మీరు గ్రహించెదరు" (యోహాను 8:28)

## తండ్రి తన అధికారమును కుమారునికి ఇచ్చియున్నాడు

**The Father delegates authority**

"తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు. .......
తండ్రి ఏలాగు తనంతట తానే జీవముగలవాడై యున్నాడో అలాగే
కుమారుడును తనంతట తానే జీవముగలవాడై యుండుటకు కుమారునికి
అధికారము అనుగ్రహించెను "(యోహాను 5:22, 26)

పై తెలిపిన వాటినన్నిటిని బట్టి చూడగా, దేవుని గురించి ఆయనే మనకు తండ్రియై యున్నాడని ఎన్నో విషయాలను, యేసువైపు పరిశీలనగా చూడటం ద్వారా తెలుసుకొనియున్నాము. యేసు తండ్రిని బయలుపరచడానికి వచ్చి యున్నాడు మరియు ఎప్పుడైతే మనము యేసువైపు చూస్తామో అప్పుడు దేవుని స్వభావలక్షణాలు

చూడ గలుగుతాం. మన యొక్క పరలోకపు తండ్రి ఎంతో సమీపంలో ఉన్నాడు, మరియు తన పిల్లలను ఆయన ఎంతగానో ప్రేమిస్తున్నాడు. ఆయన అంతము లేని శాశ్వతమైన ప్రేమతో మనల్ని సంరక్షిస్తాడు. ఈ రకమైన తండ్రి ఉండగా, మనకు కలిగే ఒకే ఒక్క సందేహం ఈ విధంగా ఉంటుంది: ఆయనకు మనము పిల్లలము ఏ రీతిగా కాగలము?

## మనము ఏ రీతిగా దేవుని యొక్క పిల్లము కాగలము?

**How do we become children of the Father?**

బైబిలు గ్రంథము తండ్రిని గురించి ఎంతో తెలియజేస్తూవుంది. అయితే ఇంతకంటే ఎంతో సామర్థ్యముగల విషయాలను కూడా చూపిస్తూవున్నది:

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టిన వారే గాని, రక్తము వలననైనను శరీరేచ్ఛలవలననైనను మనుషేచ్ఛలవలననైనను పుట్టినవారు కారు" (యోహాను 1:12-13)

మనము ఏ రీతిగా దేవుని పిల్లము కాగలము అను ప్రశ్నకు సరియైన సమాధానము కావలెననిన మనము యోహాను సువార్తను చదవవలసివుంది. యోహాను సువార్త అనునది "తండ్రిని గురించి" తెలిపే పుస్తకము. ఎందుకనగా ఇతర పుస్తకములకంటే ఈ పుస్తకము దేవుని తండ్రిగా చాలా వచనాల ద్వారా తెలియజేస్తుంది (3 వచనాల ద్వారా) అదే విధంగా ఇది "చిన్న పిల్లల పుస్తకం" అని కూడా తలంచవచ్చును.

యోహాను సువార్త యొక్క ప్రధానాంశములు ఈ విధంగా ఉన్నవి:-

★ **దేవుడే పరలోకపు తండ్రియై యున్నాడు.**

**God is the Heavenly Father**

★ **యేసు తండ్రి యొక్క కుమారుడై యున్నాడు.**

**Jesus is the Son of the Father**

★ **యేసు నందు విశ్వాసముంచినట్లైతే మనము కూడా దేవుని పిల్లలము కాగలము.**

**We can become His children too if we believe in Jesus**

దేవుని యొక్క గుణ గణాలలో ప్రధానమైన విషయం ఆయన పిల్లలును దేవుని గుణాలు కలిగివుండటమే. యోహాను సువార్త దేవుని కుమారుడు, అను అంశమును గురించియు, మరియు ఇతరులు కూడా ఆయనకు ఏ రీతిగా పిల్లలు కాగలరో అను అంశమును గూర్చిన క్రమమును తెలియజేస్తూవున్నది.

యేసు చేసిన వివిధమైన చర్చలలో మనము ఏ రీతిగా దేవునికి పిల్లలుకాగలమో అనే అంశము గూర్చి యోహాను 3వ అధ్యాయము ఎంతో స్పష్టముగా తెలియజేస్తూవుంది. ఆ కాలమున యూదుల పారంపర్యాచారాలలో పెద్దయైన నీకోదేముకు యేసుకు మధ్య జరిగిన సంభాషణ ఈ అధ్యాయమందు నమోదు చేయబడివున్నది. ఈ సంభాషణయందు మనము దేవుని కుటుంబములో సభ్యులు కావలెనంటే ఏం చేయాలో ఎంతో స్పష్టముగ తెలియజేశాడు, ఈ సంభాషణలో మూడు సంక్లిప్తమైన సమాచారములు యేసుకు, నీకోదేమునకు మధ్య జరిగియున్నవి. దానికి సంబంధించిన స్పష్టమైన సమాచారము ఈ క్రింది విధంగా ఉంది.

## యోహాను సువార్త 3వ అధ్యాయమునుండి పాఠములు
**Lessons from John 3**

మొదటి మార్పు (యోహాను 3:2-3)

First Exchange (John 3:2-3)

నికోదేము:- బోధకుడా నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడవు. మరియు దేవుడు నీకు తోడైయున్నాడు.

యేసు:- నీవు దేవుని రాజ్యములో నిజముగా ప్రవేశించగోరినట్లైతే నీవు పైనుంచి (గ్రీకులో వ్రాయబడిన "పైనుంచి" అనునది "కొత్తగా" లేక "తిరిగి" అనుమాటికి సమానముగా నున్నది.) జన్మించాలి ఇంకొక విధంగా, దేవుని పిల్లలే రాజ్యమును స్వతంత్రించుకొనగలరు.

రెండవ మార్పు (యోహాను 3:4-8)

**Second Exchange (John 3:4-8)**

నికోదేము: ఇది ఏలాగు జరుగును? ఒక మనుష్యుడు రెండవసారి తిరిగి జన్మించగలడా?

యేసు:- "పైనుంచి" జన్మించవలెననిన తప్పకుండా నీవు ఒక ప్రత్యేకమైన మార్గము నుండి జన్మించాలి:

నీళ్ళలోను, ఆత్మలోను, బాప్తీస్మమనగా - ఒక్క దాని యందు రెండు సంఘటనలు. నీవు ఎప్పుడైతే బాప్తీస్మము పొందెదవో, నీవు నీళ్ళలోనికి వెళ్ళి, తిరిగి దేవుని యొక్క బిడ్డగా పైకి వస్తావు. నీవు ఎప్పుడైతే నీళ్లనుంచి పైకి వస్తావో అప్పుడు నీవు తిరిగి ఆత్మీయంగా జన్మించి దేవుని బిడ్డగా మొదటి శ్వాసను తీసుకుంటావు.

మూడవ మార్పు (యోహాను 3:9-12)

**Third Exchange (John 3:9-12)**

నికోదేము: ఇది ఏలాగు జరుగును?

యేసు:- నీవు ఈ రాత్రి సమయమున ఇక్కడికి రావడానికి, నా పలుకులు నా క్రియలు, కారణములైయున్నను, ఇప్పటికీ నీవు నాయందు విశ్వాసముంచడంలేదు. ఇప్పుడు నీ ఆలోచనలను పరలోక సంబంధమైన విషయాలతో పోల్చి చూపిస్తున్నప్పటికీ, ఇప్పటికీ స్పష్టంగా నన్ను నమ్మడానికి సిద్ధంగా లేవు. అయితే నీవు దేవుని బిడ్డవుగా వుండవలెననిన తప్పక నమ్మవలెనని చెప్పెను.

ఆ కాలమున నికోదేము ఇశ్రాయేలీయుల చేత బాగా గౌరవింపబడుతున్న వ్యక్తి. ఆయన యేసును ఎరిగియుండినను, ఆయనకు ఏదీతెలియదు, ఎందుకనగా అప్పటికీ ఆయన దేవుని బిడ్డ కాదు. ఆయన ఎంతో జ్ఞానము కలిగినవాడైనప్పటికి, పూర్తి వివేచనతో యేసును నమ్మలేదు. దేవుడు పాపములను పరిహరించును అను దానిని ఆయన నమ్మలేదు. అయితే శతాబ్దలనుంచి, కొంచెం, కొంచెంగా అభివృద్ధిచెందిన నియమాలు, విముక్తిని కలిగిస్తాయని దృఢమైన భావము కలిగియుండేవాడు.

ఇక్కడ మనము హృదయమందుంచుకొనవలసిన ప్రాముఖ్యమైన నియమమొకటున్నది. దేవుని యొక్క ప్రతి వాక్యము బోధిస్తున్న భావాలను మనము

మనస్సుతో అర్థం చేసుకొనగలం. అయితే మనము నిజంగా వాటిని నమ్మనట్లైతే, నిజంగా మన జీవితాలను దేవునికి సమర్పించుకోనట్లైతే, అప్పుడు మనమందరము కూడా నికోదేము వంటివారమే - సంవత్సరాలుగా నేర్చుకున్నటువంటి మనస్సుతో మనము యేసు ముందు నిలిచిననూ ఆయనను నమ్మనట్లైతే, అప్పటికీ మనము తండ్రికి పిల్లలము కాము. ఆత్మీయ జ్ఞానమునకు, ఆత్మీయ విశ్వాసమునకు మధ్య, మనము సరియైన అవగాహన కలిగియుండవలెను. విశ్వాసమునకు ముందు జ్ఞానము అవసరమైయున్నది. అయితే జ్ఞానమే విశ్వాసమును పొందలేదు.

బైబిలు గ్రంథమంతటిలో ఉన్న విశ్వాసమునకు సంబంధించిన నిర్వచనాలలో సామెతల గ్రంథం నుండి తీసుకున్న కొన్ని వచనాలు ఈ విధంగా ఉన్నవి.

“నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మికయుంచుము నీ ప్రవర్తన అంతటియందు త్రోవలను సరాళము చేయును, నేను జ్ఞానిని గదా అని నీవనుకొనవద్దు యెహోవాయందు భయ భక్తులుగలిగి చెడుతనమును విడిచిపెట్టుము అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యమును నీ యెముకలకు సత్తువయు కలుగును.” సామెతలు (5:1-8)

దేవుని బిడ్డగా మార్పు చెందడమనేది, యేసు నందు విశ్వాసముంచడం ద్వారా ప్రారంభమౌతుంది. అయితే అదే చివరిది కాదు కానీ, మనము సంపూర్తిగా నూతనంగా జన్మించవలెనంటే నీటియందును, ఆత్మయందును తిరిగి జన్మించాలి.

## సువార్తను గురించిన సారాంశము యోహాను 3:16

### A Gospel summary in John 3:16

యోహాను సువార్త 3వ అధ్యాయము 16వ వచనంలో యేసు నికోదేముకు ఏమైతే చెప్పియున్నాడో అదే విషయాన్ని ఇచ్చి యున్నారు. అంతే కాకుండా ఈ 21వ శతాబ్దంలో కూడా పై వచన సారాంశము ద్వారా యేసు యొక్క పలుకులను ఈ యోహాను పుస్తకం ద్వారా వినగలుగుతున్నా పై వచనం యొక్క సారాంశమును బట్టి, బైబిలునందు మంచి ప్రావీణ్యము గలవారు చిన్నగా ఉన్న సువార్త అని సంబోధించారు. పై వాక్యము దేవుని కుటుంబంలో ఒక సభ్యుడిగా చేరడానికి ఎంతో

బలమైన సాక్ష్యాన్ని లేక క్రమమును కలిగివున్నది.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను...." ప్రతి తండ్రిని కూడా ప్రేరేపించునది. ప్రేమ మాత్రమే, అదే విధంగా మన పరలోకపు తండ్రి విషయంలో కూడా ఇది సత్యమైనది. ఆయన మనలను సంరక్షిస్తున్నాడు. అంతే కాకుండా మరణము యొక్క వేదనల నుంచి కూడా తప్పించుకోడానికి ఎంతో విలువైన ఒక మార్గాన్ని మనకోసం ఏర్పాటుచేసివున్నాడు.

"తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను....." విమోచన అన్నది దేవుని నుండి కలిగినది మరియు కొనలేని ఉచితమైన బహుమానమైయున్నది.

"తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచిన వానికి......" నీవు నమ్మనంతవరకు, నీవు తిరిగి జన్మించలేవు... మరియు దేవుడు వాగ్దానము చేసిన దానిని తప్పకనెరవేర్చునని ధృఢవిశ్వాసంపొందేంతవరకు, కేవలము మన విశ్వాసమును బట్టే తీర్పు పొందెదము. విశ్వాసమును బట్టి మాత్రమే.

"వానియందు విశ్వాసముంచు..." **అందు** అనేపదం గ్రీకు నుండే తుర్జుమా చేయబడినది, క్రొత్త నిబంధనలలోని ఇతర సంధర్భాలలో ఈ గ్రీకు పదం **అందులోకి** అనికూడ తర్జుమా చేయబడింది. అది మనము తర్జుమా చేసినట్లైతే వానిలోనికి విశ్వాసముంచు ప్రతివాడు... **లోనికి** అనునది చిన్న పదమైనను ఈ సారాంశంలో ఎంతో ప్రాముఖ్యమైనదై యున్నది. మరియు విశ్వాసము - జ్ఞానము అను వాటి మధ్య సంబంధమును సూచిస్తున్నది. మనకు క్రీస్తు బాగా తెలిసివుండవచ్చు, అయితే ఆయనలో మనము లేకపోవచ్చు. ఒక వేళ నికోదేమువలే ఎంతో జ్ఞానము కలిగిన వారైవుండవచ్చు అయితే దేవుని యొక్క అద్వితీయ కుమారుని యందు విశ్వాసము లేని వారుగా ఉండవచ్చు. మన యొక్క విశ్వాసము తప్పక మనల్ని బాప్తీస్మమునకు నడిపిస్తుంది. అయితే మనము నీటిమూలముగా జన్మింపకపోతే మనము దేవుని రాజ్యమును చూడము.

"నశింపక....." క్రీస్తు లేకుండా పాప భయము నుంచి స్వస్థత లేదన్న విషయం మనము తప్పక గ్రహించాలి. "అయితే నిత్యజీవము పొందునట్లు ..." ఒక తండ్రి యొక్క కుమారుడు ఆ తండ్రియొక్క స్వాస్థ్యమందు లేక యింటియందు నివసిస్తాడు. అపోస్తలుడైన యోహాను తాను మరణించకముందు

చూసినటువంటి క్రొత్త యెరూషలేమును గూర్చి ఈ విధంగా వర్ణించాడు. (ప్రకటన 21:1-4)

యోహాను సువార్తనుంచి ఎత్తిచూపించే కొన్ని మూలాంశములు:
యేసు దేవుని యొక్క కుమారుడు.
దేవుడు ఒక తండ్రివలే మనల్ని ప్రేమిస్తున్నాడు. పాపపరిహారమునకు తన జనితైక కుమారున్ని సమర్పించాడు. ఆ పరిహారము మనకు కూడా వర్తించవలెనంటే, మనము తప్పకుండా యేసునందు విశ్వాసముంచవలెను మనము నీటిమూలముగాను ఆత్మ మూలముగాను జన్మించకపోయినట్లైతే దేవుని రాజ్యంలో ప్రవేశించలేము. విశ్వసించుము, బాప్తీస్మము ద్వారా తిరిగి జన్మించుము, మరియు దేవుని సొంత బిడ్డగా మార్పు చెందుము.

## అపోస్తలుడైన పౌలు యొక్క పత్రికలనుంచి కొన్ని పాఠ్యాంశాలు

**Lessons from the writings of the Apostle Paul**

ఈ వర్తమానము యోహాను వ్రాతలవలే అసాధారనమైనది కాదుకానీ పౌలు యొక్క పత్రికలలోని విషయములన్నిటికంటే ఇది ముఖ్యాంశమైయున్నది. వ్యక్తిగతంగా దేవుని బిడ్డగా మార్పుచెందడం పౌలు యొక్క ఉద్దేశ్యంలో ప్రధానమైనదిగా ఉన్నది. తార్సు పట్టణమునకు చెందియుండి, అబ్రాహాము సంతానమైయుండి, సత్యసంబంధమైన సువార్తకు విరోధిగా ఉన్న సౌలు ఆత్మమూలంగాను, నీటిమూలంగాను జన్మించాడు. అన్నింటిలో కంటె దేవుని బిడ్డగా జీవించడమనేది ఎంతో వేరుగా ఉన్న విషయమని వెలుగులోనికి తెచ్చాడు. ఇది దేవుని కుమారుని యందు విశ్వాసముంచడానికి ప్రధాన ఆధారమని మరియు దేవుని కృపచొప్పున పాపవిమోచనమునకు పునాది అని తన పత్రకల ద్వారా తెలియజేస్తున్నాడు.

"అయితే దేవుని మాట తప్పిపోయినట్టు కాదు; ఇశ్రాయేలు

సంబంధులందరును ఇశ్రాయేలీయులు కాదు. అబ్రాహాము సంతానమైనంత మాత్రము చేత అందరు పిల్లలు కాదు కానీ, ఇస్సాకు వలనైనది నీ సంతానము అనబడును, అనగా శరీరసంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కారు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని ఎంచబడుదురు" (రోమా 9:6-8)

పౌలు బాప్తీస్మమును గురించి మరియు దేవుని కుటుంబములో చేరుట గురించి, వాటి అవసరతల గురించి గలతీయులకు వ్రాసిన పత్రిక 3వ అధ్యాయంలో ప్రత్యేకమైన విషయాలుగా చెప్పియున్నాడు. ఒకడు దేవుని బిడ్డగా ఉండుట అనునది కేవలము వారసత్వము కాదు కానీ, అది దేవుని కుమారుని యందు విశ్వాసముంచడమే అన్న విషయమమును వివరించియున్నాడు.

అబ్రాహాము దేవుని నమ్మినందున అది అతనికి నీతిగా యెంచబడెను. కాబట్టి విశ్వాససంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలిసికొనుడి. దేవుడు విశ్వాస మూలముగా అన్యజనులను నీతిమంతులుగా తీర్చునని లేఖనము దూరము చూచి నీయందు అన్యజనులందరును ఆశీర్వదింపబడుదురు అని అబ్రాహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను. కాబట్టి విశ్వాస సంబంధులే విశ్వాసముగల అబ్రాహాముతో కూడ ఆశీర్వదింపబడుదురు. (గలతీ 3:6-9)

యేసు క్రీస్తునందలి విశ్వాసమూలముగా కలిగిన వాగ్దానము విశ్వాసించువారికి అనుగ్రహింపబడునట్లు, లేఖనము అందరిని పాపములో బంధించెను. విశ్వాసము వెల్లడికాకమునుపు ఇక ముందుకూడా బయలు పరచబడబోవు విశ్వాసమవలంబింపవలిసిన వారముగా చెరలో ఉంచబడినట్టు మనము ధర్మశాస్త్రమునకులోనైన వారమైతిమి. కాబట్టి మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు శిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక శిక్షకుని క్రింద ఉండము. యేసు క్రీస్తునందు మీరందరు దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తీస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. (గలతీ 3:22-27)

## ముగింపు

**Conclusion**

బైబిలు గ్రంథము దేవుడు తనకు తానుగా మనకు బయలుపరచుకొని, మరియు మనము ఏరీతిగా ఆయనకు పిల్లలము కాగలమో, వాటికి సంబంధించిన సమస్త సమాధానమంతయు దానియందు పొందుపరచుకొనియున్నది. ఆ యొక్క క్రమము అసాధారణమైనదిగాను ఎంతో క్లుప్తంగాను ఉన్నది. ఆయన కుమారునివైపు చూస్తూ ఆయన మాటలను వింటూ తండ్రియెవరైనది నేర్చుకొనుము. ఆయన కుమారునియందు విశ్వాసముంచి, నీ జీవితమును ఆయనకు సమర్పించుకొనుము. యేసులోనికి బాప్తీస్మం తీసుకొనుట ద్వారా తిరిగి (పైనుంచి) నూతనంగా జన్మించుము. యేసు తిరిగి వచ్చి దేవుని కుటుంబమును ఒక దగ్గరికి సమకూర్చేంతవరకు సంపూర్ణమైన విశ్వాసము కలిగి జీవించుము.

★ తండ్రి యొక్క బిడ్డలుగా ఉండుటలో ఎంతో అద్భుతమైన శక్తి ఉంటుంది. ఇది ఎప్పటికీ కూడా తేలికగా తీసుకోకూడని ఒక గొప్ప లాభకరమైన అవకాశమైయున్నది. ఎందుచేతననగా దేవుడు ఈ భూమి మీద మనకు నిత్య జీవమును వాగ్దానము చేసియున్నాడు.

★ తండ్రి యొక్క బిడ్డగా మార్పు చెందవలెనంటే, మనము తప్పక క్రీస్తునందు విశ్వాసముంచవలసియున్నది. మనము తప్పక ఆయన గురించి తెలుసుకొనవలసియున్నది. అయితే ఆయనను గూర్చిన జ్ఞానము కంటే ఆయన యందు విశ్వాసము కలిగియుండుట ప్రాముఖ్యమైన విషయమైయున్నది. దీని అర్థము దేవుని హృదయపూర్వకంగాను, ఆత్మతోను, మనస్సుతోను నమ్మడమే. మరియు ప్రతి దినము మనము ఎదుర్కొనే నిర్ణయాలన్నింటిలో ఆయన యందు నమ్మికయుంచటమే. ఆయనను గురించిన జ్ఞానము, మనల్ని ఆయన వైపుకు నడిపించాలి.

★ తండ్రి యొక్క బిడ్డగా మార్పు చెందడమనేది కృపతో కూడిన ప్రేమపూర్వకమైన

క్రియయైయున్నది. ఇందులో మనము రక్తమాంసముల వలనైనను కానీ మనుష్యేచ్ఛలవలనైనను కాదు కానీ, కేవలము దేవుని యొక్క కృప చొప్పున నూతనంగా జన్మించగలం. పౌలు, మరియు నికోదేము వారి జీవిత కాలమంతయు భౌతికపరమైన నీతి కొరకు అన్వేషించారు వారు ఏం నేర్చుకున్నారో మనము తప్పక తెలుసుకొనవలెను. మనకు మనముగా దేవుని కుటుంబములో స్థానాన్ని సంపాదించుకొనలేము. అయితే వీటన్నిటికి బదులుగా మనము తప్పక క్రీస్తునందు నమ్మికయుంచవలెను. మరియు ఆయన యొక్క కృపచేత మనకు ఒక క్రొత్త పేరు ఇవ్వబడుతుంది. - తండ్రి యొక్క బిడ్డ.

మార్క్ డాబెన్స్పాట్

## ప్రశ్నలు:

**Questions:**

1. దేవుని గుణగణాలు, లక్షణములు పాత నిబంధనయందు ఏరీతిగా బయలు పరచబడినవి? యెహోవా అను నామమునకు అర్థమేమి? ఈ నామము, దేవుడు వివిధ కాలములలో వివిధములైన మార్గములలో బయలుపరచుకొన్న విధానాన్ని అర్థంచేసుకొనడానికి ఏ రీతిగా ఉపయోగ పడుతుంది?

2. దేవుడు అబ్రాహామునకు అనేకములైన వాగ్దానములు చేశాడు, వాటన్నిటిలో ఏది గొప్పది?

3. తండ్రి యొక్క కుమారుడైన యేసు యొక్క బోధలు, ఆయన నడవడిక మరియు ఆయన గుణగణాలను బట్టి, మనము గ్రహించిన తండ్రి యొక్క లక్షణములు ఏవి?

4. తండ్రి యొక్క బిడ్డగా మారవలెనంటే మొట్ట మొదటి మెట్టు ఏది?

5. తండ్రి (పైనుంచి) జన్మించుట అనుదాని భావమేమి?

6. నీవు తండ్రి యొక్క బిడ్డగా మార్పునొందితే, అప్పుడు నీవు జీవించవలసిన జీవితము ఏలాగుండవలెను?